# వ్యాజ్యాలు

రంగయ్యా, అనాడు తన బిడ్డ పెళ్ళి సెట్టు నీ పెళ్లిలో సంబరం పడేనే! అలు మొగుళ్లు సగుబోజులు వాళ్లింట్లో నే పెరిగితిరే మరిచిపోయావా ఏం? ఆయన మీదికి లెగిశావే!" అంటూ ముందు కొచ్చాడు ముసిలి వెంకటసామి.

"ఆ బాయన మనకేం అపకారం సేశాడనీ? పేరుకు తగ్గట్టున్న మన ఊరిని, ఇంతదాకా తెచ్చిందెవురు? తిన్న ఇంటవాసాలే లెక్కపెట్టావా!" అన్నాడు రంగయ్య.

"నిదిరెత్తే ఆయన సేతివలవల బతికొలే, ఎట్టాపొరుండా ఉంటం పనికి?" గోణిగాడు నోటు గాడు.

రంగయ్య ఆలోచనమచ్చుకొక్కరికన్నా వచ్చలేదు. ఇంతెమంది తన కెదురు తిరుగుతారని తెలుసుంటే, అసలీమాటే ఎత్తుండెడు రంగానాయుడు. కాని నోరు జారింది. రవణయ్యదాకా ఎక్కడెవాతుందో అని వాడిలిపోయాడు; పెదవిజారితే పెన్నాదాటదూ?

దొంగలగూడెం ఒక చిన్న శ్రోత్రియం. భాగస్తులెవ్వరూ ఆ ఊళ్ళో కాపరముండరు. కాకుంటే మామూళ్లకోజుల్లోవచ్చి పండిందంతా శిస్తు తీసుకుని, పండలేదంటే చేతులు జాడించుకుని, అడపాదడపా సాలుకు నాలుగైదు రోజులుండి బండెక్కేవారు. ఎంచిచూస్తే, అంతా పన్నెండిండ్లు అక్కడ ఉండేది శ్రోత్రియంలో సగానికి పైచిలుకు రంగానాయుడు తండ్రి సుబ్బానాయుడు సాగుచేసేవాడు. మిగిలింది, రెండు రెడ్డి కుటుంబాలు చెస్తున్నయ్. పోగా, మిగిలిన తొమ్మిదీ, తక్కువకులాలవారి ఇండ్లు. దిక్కులేని పక్షులైపోయారు మరీ వాళ్లు పాపలే! కొంతమంది నాయుడింట్లో పనికి చేరారు కొంతమంది రెండు రెడ్డిఇండ్లలోకమతగాళ్లుగా చేరారు. పోగా ఇక మిగిలినవారికి కొంగతనాలు మిగిలాయి. అందువల్లే ఆవూరుకు కొంగల గూడెమని పేరొచ్చిందికూడా. పోలీసులకుకూడా చూచాయగా తెలుసు కాని, అసలే నట్టడివిలో ఉంది ఆ వూరు. పైగా అంతా ఒకకట్టుగా ఉండేవారు. తనను పోలీసుడిగలేదు గాబట్టి, పెదనాయుడు, అంటే సుబ్బానాయుడుగూడా వాళ్లకు కొంచెం అండగా ఉండేవాడు. అందుచేత పోలీసులు కొంచం వెనకడుగే వేసేవారు.

రవణయ్యబాగా చదువుకున్న మనిషి. అందులో ఒకరి మోచేతిక్రింద బ్రతికటం ఇష్టం లేదు శ్రోత్రియం చూసుకుంటానన్నాడు. "ఒరే అది దొంగలగూడెంరా నాయనా! నీవాడిన్న వాడివి; అక్కడ కాపర మేమిట్రాఅని కన్నీళ్లతో నోరుపెట్టుకునికొట్టుకున్నారు అమ్మ, అబ్బ. కాని వింటేనా! ఇరవైయేళ్ళ వయస్సు వాళ్ళున్న రామలక్ష్మమ్మ, ఇరవై తొమ్మిదిండ్లతెనూ బయలుదేరారు దొంగలగూడెం కాపరానికి. "పాలిమేరదాటనీ ఏజేస్తానో" అంటూ ఎగిరాడు పెదనాయుడు. కాని తీరా వారొచ్చాక ఉలకాలేదు; పలకాలేదు. పోలాన్నిమిగతా తొమ్మిండ్లకూ ఎక్కడిస్తాడో" అని అనుకున్నవే అలా ఎగిరాడు నాయుడు. అనుకున్నతతా అయింది. పదిమంది భాగస్తులనూ పిలిచాడు రవణయ్య. తక్కువ పలుకులతో తలో నాలుగెకరా లిస్తానన్నాడు. పదుగురు భాగస్తు లొప్పుకోక పోయినా, అలా అనుచిచూస్తే వారికి బాగానే తోచింది. ఆ తొమ్మిదిండ్లవారినీ పిలిపించాడు, "ఒరే కొంగతనాలెందుకు చేస్తారు. మీ పెళ్లాలపుస్తెలు గట్టివిగాబట్టి ఇంకాబ్రతికున్నారు. తలో నాలుగెకరాలు ఊరికే ఇస్తాను చేసుకోండి" అన్నాడు. వారికి సబబుగానే తోచింది. సరే అంటే సరే అన్నారు. పెద నాయుడు ఎంత పెద్దరైతైనా, పదిమందీ రవణయ్య మాటకు తలొగ్గేసరికి, తోకముడిచాడు పెదనాయుడు. కళకళ లాడింది దొంగల గూడెం పెద్దలతో. పదిమందికీ కొవ్వలినంతపని. ప్రక్కఊళ్ల వాళ్ళంతా చేయెత్తి దణ్ణం పెట్టారు రవణయ్యకు. దొంగలంతా దొరలయ్యారు. కడుపు నిండుతుంటే దొంగతినా లెందుకుంటాయి? సుబ్బయ్య నాయుడుగూడా లోపలేలా పన్నా పైకి బాగానే మాట్లాడేవాడు.

నాలుగేండ్లలో తలకొక పదుకూకలు చేసుకున్నారు. ఊరికి పెరువేయించాలని బుద్ధి గలిగింది రవణయ్యకు "ఇసేమిరా శిస్తు జాస్తవుతుంది. ఒద్దంటే ఒద్దన్నాడు" నాయుడు. దాంతో ఇద్దరికీ మళ్లా కొంతవరకూ చెడింది. నాయుడు ప్రక్కఊరు జమీందారు పంచజేరాడు. పెరువు వేస్తే ఒకవిధంగా ఆ జమీందారుకూ కొంత నష్టమే. దొంగలగూడెం నీడున తక్కువ తీసుకొని, తినపసులు మేపుకుంటున్నాడు. పెరువువేస్తే, నూరెకరాల బీడూ నీటిమయమౌతుంది. అందువల్ల ఆ జమీందారూ ఒద్దన్నాడు. కాని రవణయ్యది బ్రహ్మప్రష్టేట! రామలక్ష్మమ్మ గడుగడలాడింది ఏమౌతుందోనని. ఎక్కడ తెచ్చాడో దేవుడికెఱుక! పదివేల అప్పుతో పెరువు పూర్తిజేశాడు. దాంతో రవణయ్యంటే బయటూరి వార్లకు కూడా బాగా గురుత్వ మేర్పడ్డది. ఎకరాముప్పందుం దాకా పండడం మొదలెట్టింది. ఇంకేం, నాయుడు మళ్లా మంచిజేసుకున్నాడు. కాని, జమీందారుకుమాత్రం తేళ్లూ, జెర్రులు పాకినట్టయింది. భాగస్తులు రవణయ్య చాకచక్యానికి చాలా సంతోషించారు. ఒట్టిచేతుల్తో వచ్చిన రవణయ్య భవంతి కట్టాడు! నీరు కట్టువాడు, సుదాం, సట్టి బడి పంతులు ఈ నాలుగు కొత్తకాపరాలాచ్చాయి. పదిమంది చేతా ఒప్పించి కట్లుముట్టకుండా చేశాడు. నెట్లు కట్లుగిచేందుకు ఇవ్వలేదు? ఇంత కష్టపడ్డాడు రవణయ్య. ఏటికాలవకోసం పిటిషన్ పెట్టాడు. అటు పడిఊళ్లు, ఇటు పదిఊళ్లల్లో ఆయన్ని తెలేనివారేలేరు!

పెదనాయుడు పోను పోను ఎంతోఅప్పుడైపోయాడు రవణయ్య. రవణయ్య వచ్చేసరికి రంగయ్యకు ఐదేండ్లంటాయి. ఆనాడు మాలిమయ్యాడు రామలక్ష్మమ్మవద్ద. బిడ్డలులేక పోవటంతో ఆమె బాగా చెరదీశింది. రవణయ్య అంతగా చెరదీయలేదుగాని, నెగువేసిన సంవత్సరానికి రంగయ్యకు మేనగోడలు సుబ్బులు పుట్టింది. సుబ్బుల్ను చేరదీశాడు రవణయ్య. ఇద్దరూ మొత్తంమీద పిల్లిండ్లల్లో నే చాలావరకూ పెరిగారు. వాళ్లి పల్లెగూడా రవణయ్య చేతిమీదుగానే జరిగిందనొచ్చు. పెళ్లి చేసినతర్వాతే ఇద్దరునలుసులు గలిగారాయనకు. అందువల్లే ఆయనకు సుబ్బులుమీద, ఆమెకు చినానాయుడు (రంగయ్య) మీద ప్రేమెక్కువయింది. వాళ్ళూ అలాగే ఉండేవాళ్ళు, పాపం.

కొడుకు లిద్దరూ చదువు కెదిగారు. వాళ్ళతో రామలక్ష్మమ్మను పంపి తినుస్వయం పాకం మొదలు పెట్టాడు. ఇక్కడ నాలుగు రోజులు, బిడ్డలవద్ద పదిరోజులు ఇట్లా కాలం గడిపేవాడు. అదే ఇంత గొడవా తెచ్చింది. రవణయ్య లేని రోజుల్లో, మళ్ళీ జమీందారు రంగయ్యతో వ్యవహారం మొదలు పెట్టాడు. ఆ మాటా ఈ మాటా చెప్పి తన గోళ్లకి తెచ్చుకున్నాడు.

ఇనాములన్ని సర్కారులో చేరుతాయన్నారు. దొంగల గూడెం గూడా చేరాల్సిందే. రవణయ్య కూడా చేర్తేనే మంచిదను కున్నాడు. తనేమో పెద్దవాడయ్యాడు, కుర్రాళ్ళెక్కడో ఉద్యోగంలో చేర్తారు. అప్పుడన్నాడు జమీందారు చినానాయుడితో "రవణయ్యను పొలమేర దాటిస్తే నీవే ఊరు పెద్ద అవుతావు. మళ్ళీ పొలం అంతా మెల్లిగా నీ కిందికి తెచ్చుకోవచ్చు. ఏటికాలువ కూడా వేయించావనిపిస్తాను" అని. నీవే అధికారమంటే ఎవరికి చేదు? దాంతో ఊళ్ళో వాళ్ళందరికీ నెప్పాడు, "ఏనాడి చాకలి, మంగలి, ఒకరేమిటి సేద్యగాళ్ళను కూడా పనికిళ్ళకండి, నేజరుపుతానుకూటికి" అన్నాడు.

అప్పుడు ముందుకొచ్చాడు ముసిలెంకట స్వామి. అనదల్చుకున్నవి నాలుగూ రంగయ్యను దులిపాడు. "ఒరే, నేనూ బతప్పుడు కాస్తో కూస్తో కన్నమేశినవాణ్ణే. నాతోటా శ్లంపడూ పోయారు. మేమంతా తలెత్తుకు తిరిగామంటే ఆ రేకారణం. అంతపెద్ద నాయుణ్ణే, వారికి దాసోహమన్నాడు. మీకేం తెలుసు కుర్రకుంకలు. ఆయన తలనాలుగెకరాలిచ్చి దోవజూపితే మీరింతవారయ్యారు. పదండ్రా రంగయ్య మాటల కేమున్నాడు మిగతావాళ్లతో. ఆ దెబ్బతో అదిరిపోయాడు రంగయ్య. మంచిగానే అన్నాడు. "సరే జరిగిందేదో జరిగింది. ఆయనదాకా పోనీయకండి" అని. కాని, లోలోకాన్ని మూసేందుకు మూకుడుందా? ఆ నోటా, ఆనోటా పొక్కి రవణయ్యదాకా వచ్చిం దీగందరగోళం. దాంతో అగ్నిహోత్రుడయ్యాడాయన. "ఈ నాముల్లో కలవకుండా చేయకుంటే మళ్లీ ఈ ఊళ్ళో పచ్చిగంజి ముట్టనని శపథంపట్టాడు. "ఈనాము ఇచ్చింది అడివి. ఊరుడేసింది మేము. కాబట్టి సర్కారులో కలవడానికి వీలులేదన్నాడు. సర్కారూ ఒప్పుకుంది. "చూసుకో, చిన్నాణ్ణి మూడు నెరువుల నీళ్లుదాగించకుంటే" అన్నాడు. రాజు తల్చుకుంటే దెబ్బలకు కొదవాళ్ళా పాతిబాకీలమీద ఒక దావా. పదిమందీనడిచే బాట మూసినందుకొక దావా, గట్టుగొట్టి డొంకదాకా చేసుపెంచినందుకొక దావా, మొత్తం మూకుదావాలు తెచ్చాడు చిన నాయుడుమీదికి. పచ్చిగాఉన్న రెండిండ్ల మధ్యా చిచ్చు పుట్టింది. పొగరాజడంతోటే విరిగి మంటజేశాడు జమీందారు. "నేనున్నాగా, భయపడ" కన్నాడు చినానాయుడుతో.

* * *

నేరుగా రవణయ్యగారింటి కొచ్చారు వాళ్లు "ఏరా చిన్నాడా, మళ్లీ చాకళ్ళను, మంగళ్ళనుపీమైనా"...అన్నాడురవణయ్య.

"ఇక నన్ను చంపకండి బాబు అవ్వేవోదు ర్డి నా లు. జమీందారుగారి మాటలెలాంటివో తెలిసింది. బుద్ధి గడ్డితిని మీతో వ్యాజ్యాలు తెచ్చుకున్నాను. నాభార్యనే బతికించారే" అన్నాడు రంగానాయుడు.

"నీ భార్యనని కాదు వారి పెంపుకు కూతురునని బ్రతికించారు. అన్నట్లు ఇక పర్తాం బాబూ ఇంటికి అంది.

"వర్తుల్లేవే సుబ్బులు. ఎల్లుండి నాకు పెళ్లంతిదినం. పెళ్ళి చూచి మరీ పొండి" అన్నాడు రవణయ్య.

అంతా విస్తుపోయారు. ఏమిట్రా అల్లా చూస్తారు. "ఎల్లుండి నాకు షష్టి పూర్తిరా" అన్నాడాయన.

"వయసు మళ్ళినా మీ బాబుగారి మాటల చమత్కారం తగ్గిందేమో చూడే. సుబ్బులూ" అంది రామలక్ష్మమ్మ.

# చీమలపట్నం

(7 వ పేజీ తరువాయి)

అక్కడి ఉన్న అల్పోష్ణంచే గింజలు పరిపక్వదశకు వచ్చును. ఎప్పుడయితే పరిపక్వదశకు వచ్చునో, గింజల లోపలి భాగం తియ్యని పంచదారగా మారడం ప్రారంభమవును ఈవిధంగా గింజలలో మార్పు ఎప్పుడయితే జరుగునో, చీమలు అప్రమత్తులుగా నుండి కని పెట్టును. వెంటనే ఈగింజలను తీసికొని ఎండలో ఎండబెట్టును. ఈ మొత్తం మార్పోష్ణంచే గింజలన్నియు పంచదారగా మారిపోవును. తర్వాత చల్లనిగూడులో నిల్వచేయును పుల్లగా మారిపోకుండా ఉండడానికి ఈవిధంగా ఎండలో ఆరబెట్టును. ఊచల్లని శీతోష్ణములలో నిల్వచేసిన ఈతియ్యని కేకులను కొనల్చినప్పుడు తీసికొని తినును.

మనిషికి, తన పిల్లలపై ఎటువంటి ప్రేమ, మమకారములు సహజమో! చీమలకు కూడా వాటి సంతానంపై ఎన్నో రెట్లు ప్రేమ ఉంది. చీమలు, వాటి గ్రుడ్లకు ఎటువంటి అపాయం రానీయకుండా జాగ్రత్తగా కాపాడును. ఈగ్రుడ్లు అతిచల్లని, అతివేడిగల ప్రదేశములో ఉంటే పెరగజాలవు. అధికోష్ణమే ఉంటే గుడ్లు చనిపోవును. అందుచే చీమలు అంత వేడిగాకుండా అంత చల్లగాకుండా మన్నగరకంగల ఉష్ణం గల్గియున్న గదులయందే గ్రుడ్లను ఉంచును. రాత్రిభాగంలో వెచ్చని గదులయందు చీమలు గ్రుడ్లు పెట్టుటకు తర్వాత ప్రతిదినం గ్రుడ్లను మార్చుచుండును వేడి కావలెనంటే పైఅంతస్తు గదులలోనికి గ్రుడ్లను తీసికొనిపోవును. అత్యధిక ఉష్ణం గల కాలంలో గ్రుడ్లను పైఅంతస్తులోనుంచి తీసివేసి క్రింది గదులలోనికి తీసికొనిపోవును

చీమల పుట్టలు మనుష్యులుంటే పట్నములతో సరి పోల్చవచ్చు. వీటికి స్వజాతీయుల్లో భేదం, సమయమొచ్చినప్పుడు చేయవల్సిన కార్యాలు అపరిమితంగా గలవు. వీటి పుట్టలలోనికి పైవాళ్లను, తమ జాతికి చెందనటువంటి భిన్నజాతివాళ్లను రానియ్యవు. ఒకవేళ వచ్చినట్లయితే చంపును. ఒకరకం గలచీమ, ఇంకొక రకమైన జాతికి చెందినగూడులోనికి పోతే, ఆ జాతి చీమలు, వచ్చిన చీమను చంపును. చీమలలో చాల జాతులు గలవు. ఎఱ్ఱచీమలు, నల్లచీమలు, పచ్చచీమలు, రెక్కచీమలు, సిద్దచీమలు, గండుచీమలు యింకా అనేక రకములు గలవు. ప్రతిఒక్క రకంగల చీమలు, ఒక్కొక్క జాతిగా విభజింపబడియున్నది. ఒకజాతికి చెందిన చీమలు, ఆజాతిలోని మరొక్కరకమైన చీమలపై దండెత్తి వాటిగూళ్లను ఆక్రమించుకొనును. స్వజాతిలోని, పరజాతిలోని శత్రువులను, దోమరిపోతులను చంపడానికి ప్రతి చీమజాతియొక్క లక్ష్యం. ఆ లక్ష్యంతోనే జాతీయసైన్యములను పుట్టలలో ఆయత్తపరచుకొని ఉండును. ఈ చీమజాతీయసైన్యములు అన్యాయంగా ఇంకొక జాతిసైన్యములపైబడి యుద్ధములు చేయవు. ఇటువంటి ఘనమైన ఆశయంతో బలమైన జాతీయసైన్యములను పుట్టలలో నింపుకొని ఉండును.

చీమలను చూచి మనుష్యజాతి అసంఖ్యాకమైన విషయములను నేర్చుకొని విజ్ఞానమును పెంపొందింపజేసుకొనవచ్చునని చాలనాళ్లక్రితం సాలమన్‌రాజు చెప్పియున్నాడు.

చీములలో అన్నింటికన్న అపాయకరమైనది గ్రుడ్డిచీము ఒక్కటే. ఈ గ్రుడ్డిచీములు పోతున్నమార్గంలో వస్తువులను అంటిత్వంచేసి చూడలేవు. ఒక విధమైన వాసనసహాయం వలన నేర్పుమార్గంగుండా పోవును. ఇవి రాత్రిభాగంలనే ప్రయాణంచేయును. అధికమైన బలంతో బయల్దేరును. త్రోవలోఎదురుపడ్డ ప్రతిప్రాణిని కరవడమే వీళ్ళపని, ధర్మం. ఈ గ్రుడ్డిచీములు కోళ్ళను, ఆవులను, యింకా అనేకరకములైన జంతువులను, తుదకు మనుష్యులనుగూడా కరచును. ఒక వేళ యివి ఒక యింటిలో ప్రవేశించినచో, అందులోఉన్న ప్రతి ప్రాణిని కరవకతీరదు. జల, అగ్నిలకు తప్ప మరి జీవిచేతనైనా వీటిని అరికట్టడం సాధ్యంకాదు.

మరియింకొక రకమైన చీములుగలవు. ఇవి తెల్లచీములు. వీనినే రెడ పురుగులంటారు. ఇవి అంత అపాయకరమైన చీములుగావు. ప్రతికార్యసామానును ధ్వంసంచేసి, స్వరూపం లేకుండాచేయుటమే వీటి కర్తవ్యం. ఈ తెల్లచీములు కల్లసామానులో ప్రవేశించి, లోపలి భాగమును సర్వంతిని, గుల్లచేసి మరివదలును. ఇంటి వాసములలో ప్రవేశించిన, ఇల్లు కూలిపోయేవరకూ వాటిని అంటిపెట్టుకొనివదలవు. ఈ విధంగా అనేకరకములైన కల్లసామానులను పాడుచేయును. వీటిని నీటివలనఅరికట్టవచ్చును. నాలుగుకోళ్ళను నీటితోనిండిన డబ్బాలలో పెట్టినచో మేజా, బల్లలలోనికి తెల్లచీములు ప్రవేశించవు. రాణినిచంపితే ఈ తెల్లచీములను పూర్తిగా అరికట్టవచ్చు. ఈ తెల్లచీముల గూటికి తిన్నగా రంధ్రంచేసి చూచినచో రాణిచీమ స్పష్టంగా కనబడును. ఇది ఒకఅంగుళమునకు పయిని ఉండును. ఈ రాణివుంటేనే యీ తెల్లచీములుంటాయి. ఎప్పుడయితే అది కనబడదో, ఇవి కూడా ఉండవు. మానవులు చీములనడిచే నడతను, కట్టుబాటులను, సంఘీభావమును పరిశీలించినచో తెలియరాని విషయములు అనేకము తెలియగలవు.



భారత ప్రభుత్వ ఇంధన [illegible] మంత్రి [illegible] గోపాలనాయుడయ్యంగారు ఇటీవల హైదరాబాదుకు విచ్చేసినప్పుడు [illegible] బసవరాజుగారు వారినిసందర్శించారు.

# వారఫలాలు

ఫిబ్రవరి 25 వ తేదీ మొదలు మార్చి 3 వ తేదీ వరకు

(శ్రీ) రావినూతల ఆంజనేయులు

## మార్కెట్టు మార్పులు

అన్ని మార్కెట్లూ రాజకీయ పరిస్థితుల ననుసరించి 26 సాయంత్రంనుండి తర్జనభర్జనలున్నవి. హెచ్చుసప్పుళ్లూ అమ్మకం మంచిది. వెండి చురుకు తగ్గుతుంది. బంగారు వారాంతంలో ఎక్కువ మందం. నూనెలు 1, 2 ల్లో తిగ్గి మరల 3 హెచ్చుతవి. వాటా మార్కెట్టు 4 వారాల్లో ఎక్కువ తగ్గుతుంది. అమ్మి కనిపెట్టియుండండి. ఎక్కువ లాభం కలుగుతుంది.

## మీ రాశిఫలం

**మేషం** (అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో ఆలోచనలేకుండా అవసరం కలగని సందర్భాలలో ఎవరితోకూడా ఎక్కువగా మాట్లాడవద్దు. పాతివ్యవహారాలు మనస్సును కలచివేస్తూయుంటవి. అల్పులతో తగాదాలు కలిగే సూచనలున్నవి. ధనాదాయం గతివారంలో కన్నా మేలుగానే యుంటుంది. మీ శరీరాన్ని ఎండవేడి తగలకుండా చూచుకుంటే ఆరోగ్యం కూడా బాగానే యుంటుంది. పరిష్కారాలు ప్రయాణం పెట్టుబడులకూ బాగాలేదు.

**వృషభం** (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తివ్యవసాయ పరిస్థితులు గత వారంలో కన్నా మేలుగా యుంటవి. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. ఉద్యోగ నౌకరీల్లో నీపై అధికారుల సలహా ననుసరించి పొంది. అనుకూల మార్పులు కలుగుతవి. సంఘంలో హోదా, వ్యాపారంలో ఆదాయం పెరుగుతవి. బుణబాధ కొంత తగ్గుతుంది. మొండి వ్యవహారాలను సుళువుగా వదలించుకొనగలుగుతారు. భూములూ నగలూ యంత్రాలూ కొనడానికి యిది మంచి సమయం.

**మిథునం** (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ డబ్బు చిక్కులు చాలా తగ్గుతవి. 27 సాయంత్రం వరకూ యితరులకు సంబంధించిన జబాబుదారీ వ్యవహారాలేవీ పైనయుంచుకొనవద్దు. వృత్తి పుద్యోగాలలో శ్రేమ హెచ్చుతుంది. సాటివారితో కలహాలు కలుగుతవి. చట్టాలూ రెసులూ వదలండి. 28, 1 ల్లో వ్యాపారవృత్తుల్లో మీరు కోరే మార్పులూ అనుకూలతా 2, 3 ల్లో జరుగుతుంది. ప్రయాణం పరిష్కారాలూ లాభించు కలవు. ఆప్తుల సహాయం పొందుతారు. 26 ఆశాభంగం. శుభవార్త.

**కర్కాటకం** (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో మీరు కొంత పట్టుదలతో వ్యవహరించే వృత్తిపుద్యమాల్లో సుముఖులు కాలేరు. శక్తికి మించిపోవడంవల్ల కలిగే శ్రమ మీకు బాగా అనుభవం. కనుక జాగ్రత్త అవసరం. 25 పరిష్కారాలు ఆగుతవి. విషజంతువులవల్లా అగ్నివల్లా భయం కలుగవచ్చు. 26, 27 శ్రమకు తగిన ఫలితం యుండదు. 28, 1 ల్లో ఆరోగ్యభంగం 2, 3 ఆరోగ్యాభివృద్ధి; ధనలాభం శుభవార్త.

**సింహం** (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో మీ కుటుంబ ఆర్థిక వ్యవహారాల్లో క్రొత్త చిక్కులు కలిగే సూచనలున్నవి. వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధికి అటంకాలు ఎక్కువ. కష్టంలో ముల్లులాగా బాధించేవారు ఇరుగుపొరుగున చేరుతారు. తొలగియుండడంవల్ల మేలు కలుగుతుంది. క్రొత్త మార్పులకొరకై ప్రయత్నం మానుకొనడం మంచిది. స్పెక్యులేషన్ పాడు సాలూ ప్రస్తుతం వద్దు. ఆడవారికి ఆరోగ్యభంగం కలుగుతుంది.

**కన్య** (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో చాలాకాలంగా మీ పూర్వదాను అరికట్టడానికి ప్రయత్నించే వారిని యెదుర్కొనడం కలుగుతుంది. కుటుంబ పరిస్థితులూ, అప్పులూ నిద్రాభంగం కలిగించు కలవు. వ్యాపార వృత్తుల్లో సరియైన అవకాశాలు పొందలేరు. దూరప్రయాణం శ్రమమీద నెరవేరుతుంది. సంఘకార్యాలు తృప్తికరంగా నెరవేర్చ కలుగుతారు. పరిష్కారాలకూ పెట్టుబడులకూ, వ్రాతలకూ 28, 1 అనుకూలం. 26 శుభవార్త.

**తుల** (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 25 ఆశాభంగం, ఆరోగ్యభంగం 26, 27 ల్లో తలపెట్టిన కార్యాలు సుముఖంగా యుంటవి. ప్రయాణం సుఖంగా నెరవేరుతుంది. ఆప్తులనూ, బంధువులనూ కలుస్తారు. ఉద్యోగ వృత్తుల్లో క్రొత్తమార్పులకూ అభివృద్ధి ప్రయత్నాలకూ యింకా మంచి సమయం రాలేదని గ్రహించండి. శ్రమలో ఆలోచనలతో యెక్కువకాలం గడుస్తుంది. 28, 1 పరిష్కారాలకూ, వ్రాతలకూ భూములు కొనడానికి అనుకూలం 1 శుభవార్త.

**వృశ్చికం** (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో పరిస్థితులు గత వారంలో కన్నా మేలుగా యుంటవి. ఆప్తుల సహాయంతో వృత్తిలో అభివృద్ధి కలుగుతుంది. ఇండ్లూ భూములూ అభివృద్ధిపరచే ప్రయత్నాలు అనుకూలంగా యుంటవి. భార్యా బిడ్డల ఆరోగ్యం సరిగా యుండనందువల్ల భోజనం సంతృప్తికరంగా యుండదు. సంఘంలో సంతోషంగా కాలక్షేపం జరుగుతుంది. 25 పరిష్కారాలకూ 28, 1 ప్రయాణానికీ, నూతన యత్నానికీ మేలు.

**ధనుస్సు** (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పాదం)

ఈ వారంలో అందుబాటులోయుండే సామాన్యమైన పనులన్ని సులువుగా నెరవేర్చుకొనే కలుగుతారు. వృత్తి ఉద్యోగాలలో ప్రయత్నఫలితం అందుబాటులోనికి వచ్చినట్లే ఆగవచ్చు. కొందరు కలిగించిన ఆటంకాలవల్ల ఆలస్యం అవుతుంది. లౌకిక వ్యవహారాలు జయప్రదంగా యుంటవి. చట్టాలూ రెసులూ లాభించవు. 25, 3 ప్రయాణానికీ 26, 27 పరిష్కారాలకూ నూతన యత్నానికీ అనుకూలం.

**మకరం** (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో 25 విందు వినోదాలతో చిత్రి సందర్శనంతో సంతోషంగా గడుస్తుంది. 26, 27 ల్లో వ్యాపారవృత్తుల్లో కొన్ని గడ్డుపరిస్థితులు కలుగుతవి. వ్యాపారస్తులు భారం తగ్గించుకొనడం మంచిది. స్పెక్యులేషన్ కొంతభయాన్ని కలిగించవచ్చు. సంఘంలో కార్యభారం ఎక్కువగా యున్నా గౌరవాభివృద్ధి కలుగుతుంది. ఆరోగ్యం గతివారంలోకన్నా మేలు. 28, 1 పరిష్కారాలకూ నూతన యత్నానికీ మంచిది.

**కుంభం** (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ప్రస్తుత గ్రహపరిస్థితి మిమ్మల్ని ఎంతైనా పీడిస్తూయున్నది. కుటుంబ ఆర్థిక అభివృద్ధికి మీరుచేసే ప్రయత్నాలన్నీ వృథా అనియే చెప్పవచ్చు. పైన భారమైన జవాబుదారీలు పడుతవి. ప్రారబ్ధాన్ని గ్రహస్థితి సూచిస్తుంది. ఓర్పు అవసరం. త్వరలోఅన్ని చిక్కులూ తొలగుతవి. ఈ వారంలోకూడా అన్ని రంగాల్లో నూ జాగ్రత్త అవసరం. ప్రయాణ పరిష్కారాలకు 28, 1 మేలు. ఆప్తులను కలుస్తారు. 2 శుభవార్త.

**మీనం** (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 1 సాయంత్రంవరకూ ఖర్చులకు మితియుండదు. కుటుంబంలోవారే మీ ఉత్సాహానికి భంగం కలిగిస్తారు. ఉద్యోగ నౌకరీల్లో అధికారులవల్ల శ్రమ కలుగుతుంది. ప్రయాణంవల్ల వెళ్ళిన పనులు సానుకూలం కావు. 2, 3 ల్లో వాహనాలూ ఇండ్లూ మొదలయినవి కొనే ప్రయత్నాలు నెరవేరుతవి. పరిష్కారాలు లాభకరం; 2 శుభవార్త.